# పౌలు యొక్క చెరసాల పత్రికలు

రెండవ పాఠము

## త్రిత్వములో ఐక్యత

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బివిఎల్వడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో

పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ............ 1

ప్రశ్న 1: ............ 1

తండ్రి ............ 4

ప్రశ్న 2: ............ 4

ప్రశ్న 3: ............ 6

కుమారుడు ............ 8

ప్రశ్న 4: ............ 9

ప్రశ్న 5: ............ 11

ప్రశ్న 6: ............ 13

ఆత్మ ............ 15

ప్రశ్న 7: ............ 15

ప్రశ్న 8: ............ 18

ప్రశ్న 9: ............ 20

ముగింపు ............ 22



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# బైబిలు సిద్ధాంతమైన త్రిత్వము

రెండవ పాఠము: త్రిత్వములో ఐక్యత

చర్చా గైడు

సహా

డా. డెని ఎకిన్
డా. ఉచె అనిజర్
డా. మ్యాట్ కార్టర్
డా. మైక్ ఫబర్రెజ్
డా. స్టీవ్ హార్పర్
డా. జె. స్కాట్ హోర్రెల్
డా. కీత్ జాన్సన్
డా. లియ-చాంగ్ కాంగ్
డా. క్రైగ్ ఎస్. కీనర్
డా. గ్లెన్ ఆర్. క్రెయ్డర్
డా. రిచర్డ్ లింట్స్
డా. జెఫ్ లోమాన్
డా. జాన్ మెకిన్లే
రెవ. డా. ఏమాద్ ఏ. మిఖైల్
రెవ. మైక్ ఒస్బోర్న్
మార్క్ ఎల్. స్ట్రాస్
డా. కే. ఎరిక్ థోయెన్స్
డా. డెరెక్ థామస్
డా. పీటర్ వాల్కర్
డా. డేవిడ్ బి. వాలెస్

## ఉపోద్ఘాతము

క్రైస్తవులు త్రిత్వవాద ఏకదైవఆరాధికులను మన మునుపటి పాఠములో చూశాము. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ముగ్గురు సృజింపబడని పురుషమూర్తులని, సారములో ఏకైక సృష్టింపబడని సృష్టికర్తగా ఉనికిలో ఉన్నాడని మనం నమ్ముతాము. ఒకరి కంటే ఎక్కువ దేవుళ్లు ఉన్నారని చెప్పు బహుదేవతారాధికుల కంటే మనం భిన్నమైనవారము. తండ్రియైన దేవుడు మాత్రమే సృష్టింపబడని పురుషమూర్తి అని చెప్పు ఏకవాద ఏకదైవఆరాధికుల కంటే కూడా మనం భిన్నమైనవారము. అయితే క్రైస్తవుల విషయంలో, త్రిత్వ సిద్ధాంతం సార్వత్రికముగా బోధించబడుతుంది కాబట్టి కొన్నిసార్లు ఈ సిద్ధాంతమును లేఖనము నుండి ఎలా వెలికితీయాలో తెలియక దానిని ఊరకనే అంగీకరిస్తాము. కాబట్టి లేఖనములో త్రిత్వమును ఎలా గుర్తించాలో తెలుసుకొనుట మన విశ్వాసమును అర్థం చేసుకొనుటకు బలమైన సాధనంగా ఉంది.

*బైబిలు సిద్ధాంతమైన త్రిత్వము అను మన పాఠ్యక్రమములో* ఇది రెండవ పాఠము, మరియు దీనికి "త్రిత్వములో ఐక్యత" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠములో, త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులు ఒక దైవిక సారములో ఎలా ఏకమైయ్యారో లేఖనము బోధించు విధానమును మనం చూద్దాము.

### ప్రశ్న 1:

### త్రిత్వము పాత నిబంధనలో కంటే ఎక్కువగా క్రొత్త నిబంధనలో ఎందుకు స్పష్టముగా వ్యక్తపరచబడినట్లు కనిపిస్తుంది?

మనకు తెలిసినట్లే, ఒకే దేవుడు — ఒకే దైవిక సారము — ఉన్నాడని, త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులు సమానముగా, సంపూర్ణముగా దేవుడైయున్నారని త్రిత్వ సిద్ధాంతం బోధిస్తుంది. అయితే, పాత నిబంధనలో బైబిల్ సత్యం పూర్తిగా మరియు స్పష్టముగా బయలుపరచబడలేదు. బదులుగా, త్రిత్వము అను క్రైస్తవ సిద్ధాంతం చాలా వరకు క్రొత్త నిబంధనలో నుండి వస్తుంది. అనగా పాత నిబంధన తప్పు లేక



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తక్కువది అని కాదుగాని, పాత నిబంధన అసంపూర్ణమైన ప్రత్యక్షత అని మనం గ్రహించాలి. దేవుడు తనను తాను ఒకేసారి బయలుపరచుకోలేదు. కాబట్టి, లేఖనములో త్రిత్వము యొక్క ఐక్యతను మనం చూసినప్పుడు, ఒక సులువైన ప్రశ్నతో ఆరంభించుట సహాయకరంగా ఉంటుంది: త్రిత్వము పాత నిబంధనలో కంటే ఎక్కువగా క్రొత్త నిబంధనలో ఎందుకు స్పష్టముగా వ్యక్తపరచబడినట్లు కనిపిస్తుంది?

**డా. డెని ఎకిస్**

**త్రియేక దేవునిని గురించి అవగాహన "ప్రక్రియాత్మక ప్రత్యక్షతలో" కలుగుతుందని మనం గుర్తించాలి, దానిలో దేవుడు, లేఖనము యొక్క ప్రామాణిక గ్రంథము నుండి క్రొత్త నిబంధన వరకు, ఆయన ఎవరు మరియు ఆయన కార్యములు ఏమిటి అను విషయమును ప్రక్రియాత్మకముగా బయలుపరుస్తున్నాడు, ఫలితంగా ఉదాహరణకు మీరు పాత నిబంధనలో "దేవుని ఆత్మ" అను మాటను చూసినప్పుడు, తండ్రి మరియు కుమారుని మధ్య విప్లవాత్మక ఎడబాటును మీరు చూపుటకు ఎలాంటి కారణం లేదు. మీరు దేవుని ఆత్మను గురించి మాట్లాడుతున్నప్పుడు, మీరు దేవుని గురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు, అవును, మనం క్రొత్త నిబంధన ప్రత్యక్షత యొక్క వెలుగులో మరింత ఎక్కువగా తెలుసుకొను త్రియేక దేవునిలోని మూడవ పురుషమూర్తిని గురించి మీరు మాట్లాడుతున్నారు, అయినప్పటికీ పాతనిబంధనలో దేవుని ఆత్మను గురించి మాట్లాడునప్పుడు మీరు తండ్రి లేక కుమారుని గురించి మాట్లాడు విధంగానే దేవుడు అని మాట్లాడుతున్నారు, ఇది క్రొత్త నిబంధనలోని మత్తయి 28లో ఉన్న గొప్ప ఆజ్ఞ అను త్రియేక దేవుని గురించిన వాక్యభాగములో, లేక ఎఫెసీ 4వ అధ్యాయము మొదటి 6 వచనాలు వంటి చోట్ల ఎక్కువగా బయలుపరచబడింది. ముగ్గురు చాలా స్పష్టమైన ప్యాకేజిలో — ఇది ఉత్తమమైన పదము కాదుగాని, పని చేస్తుంది — ఒక చోట కనిపించు కొన్ని లేఖన భాగములు ఉన్నాయి — ఉదాహరణకు 2 కొరింథీ 13 చివరిలో — , కానీ పాత నిబంధనలో ఇది భిన్నమైన రీతిలో బయలుపరచబడింది.**

**డా. మ్యాట్ కార్టర్**

**దేవుడు చరిత్ర అంతటిలో ప్రక్రియాత్మకముగా మనకు సమీపమగుతున్నాడు. పాత నిబంధనలో, దేవుడు మన కంటే భిన్నముగా ఉన్నాడు, మనకు పైన ఉన్నాడు. ఆయన మనతో అగ్ని స్తంభములో మరియు మండుచున్న పొదలో మాట్లాడాడు, ఒక విధంగా ఆయన మనతో మాట్లాడాడుగాని, దూరము నుండి మాట్లాడాడు... అయితే, తరువాత క్రొత్త నిబంధన యుగములో యేసు ద్వారా దేవుడు మనకు సమీపమయ్యాడు, ఆయన మనకు భిన్నముగా మాత్రమే లేడుగాని, ఆయన మన మధ్య నివసించాడు. వాక్యము శరీరధారియై మన మధ్యన నివసించెను అని**

యోహాను చెబుతున్నాడు. అయితే సంఘ యుగములో, దేవుడు ఒక అడుగు ఇంకా ముందుకు వేశాడు. పాత నిబంధనలో వలె దేవుడు మన కంటే భిన్నముగా, మన కంటే పైగా ఉన్నాడని, క్రొత్త నిబంధన కాలములో యేసు వలె మన మధ్య నివసించుచున్నాడని లేఖనము చెప్పుట లేదుగాని, ఇప్పుడు పరిశుద్ధాత్మ ద్వారా, దేవుడు ఒక అడుగు ముందుకు వేసి, ఇప్పుడు మనలో ఉన్నాడని లేఖనము చెబుతుంది. దీని అంతర్భావములు నమ్మశక్యము కానివి. సజీవుడైన దేవుని శక్తి మనలో నివసించుచున్నది. యేసు పునరుత్థాన శక్తి మన జీవితములలో నివసిస్తుంది. అనుదినము విశ్వాసులు ఈ విషయమును అర్థం చేసుకోగలిగితే, క్రైస్తవ్యము మీరు అనుదినము నివసించు గుర్తింపు మాత్రమేకాదుగాని, అది మీలో నివసించు మీరు కలిగియున్న శక్తి అయ్యున్నదని నేను నమ్ముతాను. మరలా మరలా, మన మధ్యకు వచ్చి, ఆయన భూమి మీద ఉన్నప్పుడు ఆయన చేసిన కార్యముల కంటే గొప్ప కార్యములు చేయుటకు మనకు అవకాశం ఇచ్చు సహాయకుని గురించి యేసు మాట్లాడాడు, దాని అంతర్భావములు అమోఘములు. నాలో యేసు పునరుత్థాన శక్తి నివసించుటను నా వ్యక్తిగత జీవితంలో మరియు అనుదినము విశ్వాసులు వారి జీవితాలలో చూడాలని నేను ఆశించుచున్నాను.

### డా. జె. స్కాట్ హోర్రెల్

నిజముగా, పాత నిబంధనలో, చాలాసార్లు, దేవుడు దేవుని కంటే భిన్నమైనవాడు అను భావన కలుగుతుంది. డబర్, అనగా బయటకు వెళ్లి సృజించు దేవుని వాక్యము ఉన్నది. కొన్నిసార్లు దేవుని వలె మాట్లాడు ప్రభువు దూత ఉన్నది, మరికొన్నిసార్లు — అది అంత స్పష్టముగా కనిపించదుగాని — దేవుని కంటే భిన్నమైనదిగా ఉంటుంది. బయటకు వెడలు దేవుని ఆత్మ ఉన్నాడు... అయితే ఇవన్నీ మనం పాత నిబంధనను చదువు విధానమును ప్రభావితము చేయు పరోక్ష ప్రభావములు — అనగా మనం క్రొత్త నిబంధనకు వెళ్లినప్పుడు యేసు క్రీస్తు యొక్క సంపూర్ణ ప్రత్యక్షత పొందుతాము — అయ్యున్నవి. లూకా 24 విశేషమైనది అని నేను భావిస్తాను. ఎమ్మాయు మార్గములో యేసు ఇద్దరు శిష్యులతో మాట్లాడుతూ లేఖనములను తెరచాడు. ధర్మశాస్త్రములో, ప్రవక్తల గ్రంథాలలో మరియు కీర్తనలలో ఆయనను గురించి చెప్పిన విషయములను ఆయన వారికి వివరించినప్పుడు వారి గుండెలు మండాయి... ఇప్పుడు మనం మునుపెన్నటి కంటే స్పష్టముగా చూస్తాము. కుమారుని విషయంలో ఇది వాస్తవమైతే, పరిశుద్ధాత్మ విషయంలో కూడా ఇది నిజమైయున్నది. క్రొత్త నిబంధన ఇప్పుడు నిత్య దేవుని కుమారుడైన మన రక్షకుని గురించి మాట్లాడుతుంది కాబట్టి మాత్రమే కాదుగాని, ఇప్పుడు క్రొత్త నిబంధనలో ఆత్మలోని భిన్నత్వమును చూస్తున్నాము కాబట్టి పరిశుద్ధాత్మ విషయంలో కూడా

> ఇది వాస్తవమైయున్నది. కాబట్టి, కేవలం తండ్రిని గురించి మాత్రమే కాదుగాని, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మను గురించి కూడా అర్థం చేసుకొనుటకు ఇప్పుడు మన యొద్ద ప్రామాణిక గ్రంథ అద్దము ఉంది. కాబట్టి త్రిత్వము — ఎందుకంటే పాత నిబంధనలో దేవుడే క్రొత్త నిబంధన దేవుడు కాబట్టి — బైబిలు అంతటి యొక్క ఆధారమైయున్నదని నేను నమ్ముతాను. పాతా నిబంధన చాలాసార్లు మరుగునపడి, పాతిపెట్టబడి ఉంటుంది, కొన్నిసార్లు మాత్రమే పైకి వస్తుంది, అయితే క్రొత్త నిబంధన పాత నిబంధనను ఎత్తి చూపుతుంది, "మన స్వరూపమందు నరుని చేయుదము" వంటి మాటలను అర్థం చేసుకొనుటలో సహాయం చేస్తుంది. ఇప్పుడు, ఇలాంటి వాక్యభాగములను వ్రాసినప్పుడు మోషే త్రిత్వమును గురించి ఆలోచన చేస్తున్నాడా? ఖచ్చితంగా లేదు. అయితే అదే సమయంలో, పరిశుద్ధాత్మ లేఖనముల యొక్క సహ రచయిత అయ్యున్నాడు, కాబట్టి ఒకే దేవునిలోని ఈ అస్పష్ట బహుళత్వమును గురించి మాట్లాడు పాత నిబంధనలోని ఉప బిరుదులు క్రొత్త నిబంధనలో అద్భుతమైన రీతిలో బయలుపరచబడినవి; కాబట్టి, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామం చూస్తాము.

లేఖనములో త్రిత్వము యొక్క ఐక్యతను చూచుటకు, తండ్రియైన దేవుని గురించి బైబిల్ ఏమి బోధిస్తుందో మొదట చూద్దాము. రెండవదిగా, బైబిలు కుమారుని యొక్క సంపూర్ణ దైవత్వమును గురించి మాట్లాడుటను చూద్దాము. మూడవదిగా, పరిశుద్ధాత్మ సంపూర్ణముగా దైవికమైనవాడని లేఖనము చెప్పు విషయమును చూద్దాము. మొదటిగా తండ్రిని గురించి బైబిలు ఏమి చెబుతుందో చూద్దాము.

## తండ్రి

తండ్రి సృష్టింపబడనివాడు మరియు సంపూర్ణంగా దేవుడని లేఖనములు చాలా స్పష్టముగా చెబుతాయి. కీర్తనలు 68:5, కీర్తనలు 89:26, యోహాను 8:54 మరియు రోమా. 15:6 వంటి అనేక చోట్ల దీనిని మనం చూడవచ్చు.

### ప్రశ్న 2:

### లేఖనములు దేవుని మన తండ్రి అని ఎందుకు పిలుస్తాయి?

లేఖనములు దేవుని మన తండ్రి అని పిలుస్తాయి అనుటలో ఎలాంటి సందేహం లేదు. దేవుని మన తండ్రి అని పిలచుట ద్వారా, ఆయన సృష్టితో ఆయన ప్రజలతో దేవుడు కలిగియున్న విశేషమైన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంబంధమును బైబిల్ ఉద్ఘాటిస్తుంది. "తండ్రి" అను బైబిలు భాష త్రిత్వములోని ఇతర పురుషమూర్తులతో తండ్రి యొక్క సంబంధమును ఉద్ఘాటిస్తుంది. లేఖనములు దేవుని మన తండ్రి అని ఎందుకు పిలుస్తాయి?

### డా. రిచర్డ్ లింట్స్

దేవుని స్వభావమును గురించి మరియు మనతో ఆయన సంబంధమును గురించి ఒక ప్రాముఖ్యమైన విషయమును తెలుపుటకు దేవుడు మన "తండ్రి" అని పిలువబడ్డాడు. కాబట్టి, ఆయన — అనగా, దేవుడు — మనలను ఒక సహవాసములో, ఒక సంబంధములో సృష్టించాడు. ఆయన మనలను పురుషునిగాను స్త్రీనిగాను చేసియున్నాడు. మనం జీవించుటకు ఆయన రూపొందించిన విధానములో భాగముగా ఆయన ఈ మానవ కుటుంబమును సృష్టించాడు. ఈ నిర్మాణము, అనగా కుటుంబ నిర్మాణమును అర్థము చేసుకొను భాషలో ఆయన మనతో ఆయన సంబంధమును తెలియపరుస్తాడు. ఇప్పుడు, స్త్రీ పురుషులను ఈ వివాహ బంధములో ఐక్యపరచు, ఈ మానవ కుటుంబమును సృష్టించు రూపరచనలో ఒక భాగము ఏమిటంటే, అది దైవికమైన కుటుంబమును ఒక విధముగా ప్రతిబింబిస్తుంది: తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు. కాబట్టి, ఈ సమాజ సంబంధము, దేవుని ఉనికికి, దేవుని స్వభావమునకు కీలకమైయుండి, మనం ఒకరితో ఒకరము సంబంధము కలిగియుండు విధముగా ప్రతిబింబిస్తుంది. కాబట్టి, "తండ్రి" అను ఈ భాష ఒక భావనలో ఒక రూపక అలంకారమైయున్నది, అయితే ఇది ఒక అలంకారము అంటే గొప్పది కూడా, ఆయన మనలను సృజించిన విధానమును ప్రతిబింబించు దేవుని నమ్మకత్వ బంధము అను వాస్తవికత దేవుడు నిత్యత్వములో నివసించు సమాజములో భాగమైయున్నదని తెలియజేస్తుంది.

### డా. జెఫ్ లోమాస్

విశ్వాసులముగా మనము కలిగియున్న గొప్ప ధన్యతలలో ఒకటి దేవుని "తండ్రి" అని పిలచుట. సిలువ మీద క్రీస్తు మన కొరకు చేసిన అద్భుత కార్యములు గ్రహించుటలో ఇది మనకు సహాయం చేస్తుంది. అయితే మీరు పాత నిబంధనను చూసినప్పుడు, పాత నిబంధనలో దేవుడు తన ప్రజలకు ఇచ్చిన పేర్లను గురించి మీరు ఆలోచన చేస్తారు, తరువాత మీరు "తండ్రి" అని పేరును గురించి ఆలోచిస్తారు. పాత నిబంధనలో మనం చూసే మొదటి పేరు ఎలోహిం; అది ఆయన సృష్టికర్త, ఆయన సర్వశక్తిమంతుడు అను వాస్తవమును సంబోధిస్తుంది. మీరు చూచు తరువాత పేరు ఎల్ షద్దాయ్, ఇది పితరులకు ఇవ్వబడుతుంది, ఈ పేరు ద్వారా తాను సర్వశక్తిమంతుడనని దేవుడు చెబుతున్నాడు, అయితే ఆయన

సర్వశక్తిమంతుడు మాత్రమే కాదుగాని, ఆయన తన ప్రజల కొరకు శక్తిమంతుడు అని చెబుతుంది, మరియు ఆయన తన ప్రజలతో ముడిపడియున్నాడు అని చూపుతుంది. అవును, దేవునికి ఒక గొప్ప పేరు ఉంది, అది నాలుగు అక్షరాల పేరు, YHWH, అది దేవుని పరిశుద్ధ నామము — "నేను ఉన్నవాడను అనువాడను." అది ప్రజలకు ఎంత పరిశుద్ధమైన పేరు అంటే ఆ పేరును వారు పలకను కూడా పలుకరు. కాబట్టి, కీర్తనలలో చాలాసార్లు రచయిత ఇలా అంటాడు, "యెహోవా నామము సన్నుతింపబడునుగాక," దీనికి కారణం పరిశుద్ధాత్మ ప్రేరణలో ఆ పేరును ఉచ్చరించుటకు విముఖత అయ్యున్నది. కాబట్టి, పాత నిబంధనలో దేవుని పేరు ఎంత పరిశుద్ధమైనది అంటే, దానిని ఉచ్చరించుట కూడా వారు మరచిపోయారు; హల్లులలో భాగమైయున్న అచ్చులను వారు మరచిపోయారు. అయినప్పటికీ, మనం క్రొత్త నిబంధనకు చేరినప్పుడు, మనం ఒక సంపూర్ణమైన మార్పును చూస్తాము, ఆ మార్పు క్రీస్తు విమోచన కార్యము ద్వారా సాధ్యమైయ్యింది, అతి పరిశుద్ధ స్థలములో ఉన్న తెరలో ఉదహరించబడింది, సిలువ మీద క్రీస్తు చేసిన బలియాగము ద్వారా తండ్రి సంపూర్ణ పరిపూర్ణ అనుమతిని ఇచ్చాడని దేవుడు చెప్పుటను మనం చూస్తాము. కాబట్టి, క్రీస్తు ఏమి చేస్తున్నాడు, ఆయన దేవునిని తండ్రి అని పిలచునప్పుడు దేవునిని తండ్రి అని పిలువమని మనకు బోధిస్తున్నాడు — "తండ్రి." ఆయన పిల్లలముగా ఆయనతో మనం తోటి వారసులము, దేవుని కుమారునిగా "తండ్రి అని పిలచుటకు ఆయనకున్న ధన్యతను మనం కూడా కలిగియున్నామని ఆయన బోధిస్తున్నాడు. ఇది ఒక అద్భుతమైన ధన్యత, దేవుని "తండ్రి" అని పిలచునప్పుడు మనం బాధ్యతను కలిగియున్నాము.

## ప్రశ్న 3:

## స్వయంగా దేవుడే తండ్రిగా ఉన్న, దేవుని కుటుంబములో సభ్యునిగా ఉండుట అను వాస్తవము నుండి ఏ ప్రోత్సాహమును మనం పొందగలము?

దేవుడు న్యాయవంతుడైన, సర్వశక్తిగల రాజు, సృష్టికి తండ్రి. మన పాపముల వలన, ఆయన నిత్య ఉగ్రతను అనుభవించునట్లు ఆయన మనలను న్యాయముగానే శిక్షించియుండవచ్చు, అయితే ఆయన కృపతో మనలను ప్రేమించి, మనలను క్షమించి, మనలను నీతిమంతులుగా చేసి, ఆయన సొంత పిల్లలుగా మనలను దత్తతుతీసుకున్నాడు. అంటే ఆయన నిత్య దేవుని కుమారుని తండ్రి మాత్రమే కాదు; ఆయన మన *తండ్రి* కూడా అయ్యున్నాడు. మనం ప్రస్తుతము, భవిష్యత్తులోని క్రొత్త ఆకాశములు మరియు భూమిలో ఉన్న ప్రతి ఆత్మీయ ఆశీర్వాదమునకు వారసులము. భూమి మీద ఆయన రాజ్యమును వ్యాపింపజేయుటను వారు తమ ప్రాధాన్యతగా చేసుకున్నప్పుడు ఆయన పిల్లలలో ప్రతివారికి ఆయన ఈ ఆశీర్వాదములను ఇచ్చుటకు సమర్థుడు మరియు ఇష్టత కలిగియున్నాడు. ఆయన మన సర్వశక్తిగల,

ప్రేమగల తండ్రి, ఆయనతో మనము సన్నిహిత, నిత్య సంబంధమును కలిగియున్నాము. ఇది అన్నిటి కంటే అతి గొప్ప ఆశీర్వాదముము. స్వయంగా దేవుడే తండ్రిగా ఉన్న, దేవుని కుటుంబములో సభ్యునిగా ఉండుట అను వాస్తవము నుండి ఏ ప్రోత్సాహమును మనం పొందగలము?

### డా. కే. ఎరిక్ థోయెన్స్

దేవుడు మనలను ఆయన కుటుంబములోనికి దత్తతు తీసుకున్నాడు అను విషయమును గురించి ఆలోచించుట కంటే ప్రోత్సాహకరమైన విషయం మరొకటి లేదు... దేవుని మన తండ్రిగా కలిగియుండుట మన జీవితాలలో దేవుని కార్యము యొక్క ఉన్నత స్థాయి అయ్యున్నది. మనము న్యాయాధిపతి ద్వారా క్షమించబడుట మాత్రమే కాదుగాని, మనము దేవుని కుటుంబములో చేర్చబడ్డాము, ఆయన మన తండ్రి, మనము ఆయన పిల్లలము... ఇది మనం ఊహించదగిన అతి పెద్ద ఆశీర్వాదము.

### డా. స్టీవ్ హార్పర్

మత్తయి సువార్తలో యేసు పరలోక రాజ్యమును గురించి మాట్లాడినప్పుడు, నా ఆలోచన ప్రకారం, అది చాలా ఖరీదైనది... కాబట్టి అది ఒక పెద్ద అంశం, దానిలో మనం మైమరచిపోవుట సహజమే. అట్టి పరిస్థితి నుండి మనలను ఏమి కాపాడుతుందంటే, ఆయన ప్రభువు ప్రార్థనను గురించి మాట్లాడునప్పుడు ఇలా అంటాడు, "మీరు ప్రార్థించునప్పుడు, ఇలా అనండి, 'మా తండ్రీ'." నేను ఆత్మీయ నిర్మాణమును గురించి బోధిస్తాను, మరియు పరలోక ప్రార్థన గూర్చి నేను చెప్పే ఒక విషయం ఏమిటంటే ఏ సమయంలోనైన ఒకే సమయంలో ప్రార్థిస్తున్న లక్షలమంది ప్రజలు ఉండవచ్చని గుర్తించుచు ప్రార్థన ఆరంభిస్తాము. దేవుని మనము “దేవుడు” అని పిలచుటకు ఒక కారణం ఏమిటంటే దేవుడు ప్రతియొక్కరి ప్రార్థనను ఆలకించి ఆ సమయములో ఆయన దృష్టిని కోరుకునేది ఆ ఒక్క ప్రార్థనే అన్నట్లుగా ఆయన వాటితో వ్యవహరిస్తాడు. అయితే ఆ పరిశుద్ధ సహవాసములోకి అది మనల్ని నడిపిస్తుంది, ఆ పరలోకరాజ్యపు ఒక భాగంలోని మనల్ని తీసుకువస్తుంది. తరువాత వెంటనే తండ్రి అను పదం ఉంది, కాబట్టి ఆ ప్రార్థనలో నేను ఎవరు లేదా ఎక్కడ ఉన్నాను అనేది ముఖ్యం కాదు, అబ్బాగా దేవుని వైపు నేను తిరుగుచున్నాను, తండ్రిగా దేవుని వైపు నేను తిరుగుచున్నాను. పోలాండ్ లో ఉన్న వ్యక్తి దేవునిని “తండ్రి” అని పిలిస్తే, యునైటెడ్ స్టేట్స్ లో నేను దేవునిని “తండ్రి” అని పిలిస్తే, మేము సహోదరి సహోదరులము అని దీని అర్థం. మనము ఒకే తండ్రిని కలిగియుంటే, మనము ఒకే కుటుంబ సభ్యులము. కాబట్టి, మత్తయి పరలోకరాజ్యము అను అంశమును పదే పదే ఉపయోగిస్తూ శక్తివంతమైన రీతిలో దీనిని ఈ విధముగా

చెప్పాడు. అయితే నేను ప్రార్థించునప్పుడు, నేను చేస్తున్నదే చేస్తున్న ఇతరులతో కూడా కలిసి నేను ప్రార్థించుచున్నాను అను అవగాహనను ప్రార్థనా జీవితము కలిపిస్తుంది. నేను చేస్తున్నదే ఇతరులు కూడా చేస్తున్నప్పుడు మేము ఒకే కుటుంబమునకు చెందినవారము అని దాని అర్థం.

**డా. జెఫ్ లోమాస్**

మనం దేవుని కుటుంబమునకు చెందినవారము మరియు దేవుడు మన తండ్రి అను వాస్తవము నుండి మనం ఒక గొప్ప ప్రోత్సాహమును పొందవచ్చు. అనేక విశ్వాసులకు, క్రైస్తవునిగా జీవించడం చాలా కష్టం. ప్రపంచములో చాలా భాగాలు హింసతో నిండాయి. వారి జీవితాల్లో గొప్ప ఆనందం ఏమిటంటే వారు శరీరంలో భాగంగా ఉన్నారు, మరియు దేవుని ప్రజలుగా వారు గుర్తించబడుతున్నారు. దేవుడు మన తండ్రియని లేఖనము చెప్తుంది. రోమా 8 మనకు చెప్తున్నట్లుగా, దేవుడిని అబ్బా — అవును, వాస్తవికముగా "డాడీ" అను పదం చాలా సుపరిచితమైనది—అని పిలచే బ్రహ్మాండమైన యోగ్యత మనకు ఉంది. దేవుడు మన పట్ల ఎల్లప్పుడు శ్రద్ధ కలిగియున్నాడను సత్యము కూడా మనకుంది. హెబ్రీ పత్రికలో వ్రాయబడియున్నట్లు ఎన్నడును విడువను ఎడబాయను అని ఆయన విశ్వాసులకు వాగ్దానం చేస్తున్నాడు — మరొక సందర్భములో ఆ కాలములో హింస ఉండేది... కాబట్టి, విశ్వాసికి, దేవుడు ఇప్పుడు మన తండ్రి గనుక క్రీస్తు ద్వారా వచ్చు ఈ ప్రోత్సాహము విశ్వాసి జీవితానికి కేంద్రముగా ఉంది.

స్పష్టముగా, తండ్రియైన దేవుడు మనలను ప్రేమించి, మనలను ఆయన కుటుంబములోనికి ఆహ్వానించాడు. ఆయన పరిశుద్ధుడు, సృష్టించబడని లోకమునకు సృష్టికర్త అను వాస్తవమును మనం ఎన్నడూ నిర్లక్ష్యం చేయకూడదు. కుమారుడు, ఆత్మ తండ్రి దైవిక సారములో భాగమైయున్నారు, కాబట్టి వారి మధ్య సంపూర్ణ ఐక్యత ఉన్నదను విషయమును కూడా మనం చూస్తాము.

త్రిత్వములోని ఐక్యతను మనం విశదీకరించుచుండగా, తండ్రియైన దేవుని గురించిన బైబిల్ బోధనను మనం చూశాము. ఇప్పుడు, మన రెండవ ప్రధాన అంశమైన, కుమారుడైన దేవుని యొక్క సంపూర్ణ దైవత్వమును చూద్దాము.

## కుమారుడు

తండ్రి కుమారులు నిత్యత్వము నుండి ఒకే దైవిక సారములో ఉనికిలో ఉన్న ఇద్దరు భిన్నమైన, సృజింపబడని పురుషమూర్తులని లేఖనం మనకు బోధిస్తుంది. వారు శక్తిలోను మహిమలోను సమానులు,

వారు ప్రతి దైవిక లక్షణమును పంచుకుంటారు. కుమారుడు తండ్రితో సమానమైన దైవిక పురుషమూర్తి అని కనుపరచుట అంత కష్టమైన పని కాదు. ప్రకటన 5:13-14ను వినండి, అక్కడ యోహాను ఇలా వ్రాస్తున్నాడు:

> **అంతట పరలోకమందును భూలోకమందును భూమి క్రిందను సముద్రములోను ఉన్న ప్రతి సృష్టము, అనగా వాటిలోనున్న సర్వమును –సింహాసనాసీనుడై యున్న వానికిని గొఱ్ఱెపిల్లకును స్తోత్రమును ఘనతయు మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగునుగాకని చెప్పుట వింటిని. ఆ నాలుగు జీవులు–ఆమేన్ అని చెప్పగా ఆ పెద్దలు సాగిలపడి నమస్కారము చేసిరి (ప్రకటన 5:13-14).**

ఇక్కడ యోహాను "ప్రతి సృష్టము"ను "సింహాసనాసీనుడై యున్న వానికిని గొఱ్ఱెపిల్లకును"తో వ్యత్యాసముగా చూపిన విధానమును జాగ్రత్తగా గమనించండి. అనగా సింహాసనము మీద కూర్చొనువాడు మరియు గొర్రెపిల్ల సృష్టములు కారు. వారు దేవుని కోవలో, అనగా సమస్తమును సృజించినవారిగా ఉన్నారు. ఇందువలనే సింహాసనాసీనుడై యున్న వానిని గొఱ్ఱెపిల్లను ప్రతి సృష్టము ఆరాధిస్తుంది.

## ప్రశ్న 4:

## కుమారుడు తండ్రితో సమానుడైన దైవిక పురుషమూర్తి అని ప్రకటన గ్రంథము 5వ అధ్యాయంలోని సింహం, గొర్రెపిల్ల చిత్రములు ఎలా కనుపరుస్తాయి?

తండ్రియైన దేవుడు సింహాసనాసీనుడైయున్నాడని ప్రకటన గ్రంథం 1 నుండి 4 అధ్యాయాలు చెబుతాయి. గొర్రెపిల్ల శరీరధారియైన దేవుని వాక్యము — దేవుని కుమారుడైన యేసు క్రీస్తు—అని యోహాను 1 తెలియజేస్తుంది. ఈ రెండు వాక్యభాగములు యేసు యొక్క సృజింపబడని దైవత్వమును గురించి స్పష్టముగా బోధిస్తాయి. ప్రకటన 5లో, యేసును వర్ణించుటకు యోహాను సింహం మరియు గొర్రెపిల్ల రూపకములను ఉపయోగించాడు. కుమారుడు తండ్రితో సమానుడైన దైవిక పురుషమూర్తి అని ప్రకటన గ్రంథము 5వ అధ్యాయంలోని సింహం, గొర్రెపిల్ల చిత్రములు ఎలా కనుపరుస్తాయి?

### మార్క్ ఎల్. స్ట్రాస్

> **ప్రకటన 5 ఒక అద్భుతమైన వాక్యభాగం, ఎందుకంటే అనేక విధాలుగా అది ప్రకటన గ్రంథ సందేశమంతటిన్ని సంగ్రహిస్తుంది. యోహాను ఒక గ్రంథమును చూశాడు, ఆ గ్రంథమును విప్పుటకు ఎవ్వడును యోగ్యుడు కాడు. ఆ గ్రంథములో దేవుని యొక్క భవిష్యత్ రహస్యములు, ఈ సందర్భములో ప్రపంచ భవిష్యత్తు ఉందని తెలిసి యోహాను విలపించాడు. వెంటనే, యోగ్యుడు ఒకరు ఉన్నారని దేవదూత ప్రకటిస్తుంది. ఆయన సింహం, యూదా గోత్రపు సింహం. అది ఆదికాండము 49వ అధ్యాయములోని చిత్రం. సింహం రాజరికానికి చిహ్నం, యూదా, యూదా గోత్రము కొదమ సింహంగా, సింహపు పిల్లగా వర్ణించబడింది, అది దావీదు క్రమములో రాజుగా**

పాలించువాని చిత్రం. కాబట్టి, యోహాను ఒక సింహమును, బలమైన సింహమును చూచుటకు వెనుకకు తిరుగుతాడు. బదులుగా, అతడు త్యాగమునకు గురుతు, శ్రమలకు గురుతైన ఒక గొర్రెపిల్లను చూస్తాడు. అతడు యేసు యొక్క అందమైన చిత్రమును చూశాడు, ఎందుకంటే యేసు జయించిన రాజు, ఆయన మెస్సీయ. ఆయన అందరికీ ప్రభువు, అయినప్పటికీ బల్యర్పణ గొర్రెపిల్లగా శ్రమపడుట వలన మరణించుట వలన రక్షణను సాధించాడు. కాబట్టి, గొర్రెపిల్ల అయిన సింహం సార్వభౌమ రాజుగా ప్రభువుగా యేసు క్రీస్తు యొక్క అందమైన చిత్రము అయ్యున్నాడు. అయితే ఆ రక్షణను ఆయన మన పాపముల కొరకు శ్రమపడి, బల్యర్పణ గొర్రెపిల్లగా మరణించి సాధిస్తాడు. కాబట్టి, ఇది యేసు ఎవరు మరియు మన రక్షణ కొరకు ఆయన ఏమి చేశాడు అనుటకు బలమైన చిత్రమైయున్నది.

### డా. లియ-చాంగ్ కాంగ్, అనువాదం

ఒక సింహం యేసు యొక్క రాజరిక వైభవముకు ప్రాతినిధ్యం వహిస్తుంది; గొర్రెపిల్ల ఆయన మృదుత్వమును, మరి ముఖ్యముగా, ఆయనను పాపముల విమోచకునిగా చూపుతుంది. ఇది ఒక అద్భుతమైన విషయము. అయితే నా ఆలోచన ప్రకారం, ప్రకటన 5లో లోతైన అర్థం ఉంది. అది యేసు యొక్క దైవత్వమును చూపుతుంది. పరలోక సింహాసనము ఎదుట ఏదో జరిగిందని మనకు తెలుసు కాబట్టి ఇలా చెబుతున్నాను. ప్రకటన 4వ అధ్యాయములో, దేవుని సృష్టి అద్భుతములను కొనియాడిన తరువాత, దేవుడు ఒక గ్రంథమును పట్టుకొని కుడి చేయి పైకెత్తిన తరువాత, ఆ గ్రంథమును ఎవరైనా విప్పగలరా అని అడిగినప్పుడు స్తుతులు ఒక్కసారిగా ఆగిపోయాయి... ఈ గ్రంథమును ఎవరు విప్పగలరు? యూదా గోత్రపు సింహం అని ప్రకటించబడింది, అయితే ఒకసారి ప్రకటన జరిగిన తరువాత, సింహం ప్రత్యక్షం కాలేదుగాని గొర్రెపిల్ల ప్రత్యక్షమైయ్యింది, ఆ గొర్రెపిల్లకు గ్రంథము అందినప్పుడు, పరలోక స్థలమంతా ఆయనను ఆరాధించి స్తుతించింది. ఇది ప్రాముఖ్యమైయున్నది ఎందుంటే అక్కడ గొర్రెపిల్ల — ఒక "ప్రతిమ" ఉన్నది. పరలోక స్థలములలో ఒక గొర్రెపిల్లను ఆరాధిస్తారు అను విషయం గ్రహింపశక్యం కానిది. ఇది దేవునికి కోపం పుట్టించాలి, కాని ఆయన కోపపడలేదుగాని, ఆయన ఎదుట సర్వలోకము గొర్రెపిల్లను ఆరాధించాలని ప్రోత్సహిస్తున్నాడు. ఈ గొర్రెపిల్ల దేవుడు అనిగాక ఇంకా ఏమి చెప్పగలము? యేసు దైవత్వము ఇక్కడ పూర్తిగా కనుపరచబడింది.

ప్రకటన 5వ అధ్యాయం యేసును దైవికమైన శ్రేణిలో ఉంచుతుంది. ఆయన దేవుని సృష్టములలో ఒకడు కాడు. బదులుగా ఆయన దేవునితో సమానుడు. కాబట్టి దేవుని దైవిక కుమారునిగా, ఆయన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తిరిగివచ్చినప్పుడు ఆయన మన శత్రువులందరినీ జయిస్తాడు. సాతానుపై ఆయన విజయం సంపూర్ణమవుతుంది, దేవుని ప్రజలందరు తండ్రియైన దేవుడు మరియు ఆయన దైవిక కుమారునితో సమాధానం కలిగియుంటారు. యేసు క్రీస్తును దేవునిగా గుర్తించు లేఖనములోని అత్యంత ప్రఖ్యాతిగాంచిన వాక్యభాగం యోహాను 1:1-4: ఈ సుపరిచితమైన వాక్యభాగమును వినండి:

> **ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయనలేకుండ కలుగలేదు. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను (యోహాను 1:1-4).**

ఈ వాక్యభాగములో, యోహాను యేసును "వాక్యము" అని పిలచాడు. "వాక్యము దేవునియొద్ద ఉండెను" అని చెప్పినప్పుడు అతడు యేసుకు తండ్రియైన దేవునికి మధ్య వ్యత్యాసం చూపాడు. "వాక్యము దేవుడైయుండెను" అని చెప్పినప్పుడు అతడు యేసును దేవునిగా కూడా గుర్తించాడు.

## ప్రశ్న 5:

## యేసు దేవుడని యోహాను 1:1 ఎలా బోధిస్తుంది?

యోహాను మొదటి అధ్యాయం, ముఖ్యంగా మొదటి వచనం, యేసు దేవుని కుమారుడని, త్రిత్వములోని రెండవ పురుషమూర్తి అని రుజువు చేయుటకు సంఘ చరిత్ర అంతటిలో ఉపయోగించబడింది. ఆయన దేవుడు మరియు ఆది నుండి దేవునితో ఉన్నాడు. ఆయన సమస్త విషయముల యొక్క సృష్టిలో పాలుపంచుకొనియున్నాడు. ఆయన సమస్త విషయముల సృష్టిలో పాలుపంచుకొనియున్నాడు కాబట్టి, ఆయన సృష్టింపబడినవానిగా ఉండకూడదు. ఆయన నిత్యుడు మరియు సృష్టింపబడని సృష్టికర్త. కాబట్టి, యేసు దేవుడని యోహాను 1:1 ఎలా బోధిస్తుంది?

**డా. డేనియల్ బి. వాలెస్**

> **సంఘ శతాబ్దములన్నిటిలో, ఈ వాక్యభాగమును చూసి అంతా ఇలా అన్నారు, "ఇది క్రీస్తు దైవత్వమును గురించి మాట్లాడుతుంది." ఇరవైయ్యవ శతాబ్దమునకు చెందిన గొప్ప ఉదారవాద క్రొత్త నిబంధన పండితుడైన రుడోల్ఫ్ బుల్ట్మన్ వంటి ఉదారవాద పండితులు కూడా, యోహాను 1:1 ఎదురులేనిదని చెప్పారు. అది క్రీస్తు దైవత్వమును గురించి స్పష్టముగా మాట్లాడుతుంది. ఇప్పుడు, అక్కడ ఉన్న గ్రీకును మీరు చూసినప్పుడు, అది ఏమి చెబుతుందంటే, "వాక్యము దేవుడైయుండెను" అనునది సరియైన అనువాదం కాదని నా ఆలోచన. అది ఒక ఆచారపరమైన అనువాదం, అయితే రివైజ్డ్ ఇంగ్లీష్ బైబిల్ ఉత్తమమైన అనువాదమునిస్తుంది: "దేవుడు ఏమైయున్నాడో, వాక్యం అదే అయ్యున్నాడు."**

సారములో, గ్రీకు ఏమి చేస్తుందంటే సారము విషయంలో, ఆయన ఏమైయున్నాడు అను విషయంలో, వాక్యము దేవునికి సమానంగా ఉన్నాడు అని చెబుతుంది... కాబట్టి, యోహాను 1:1కి కొన్ని మాటలు ముందుకు వెళ్తే, "వాక్యము దేవుడైయుండెను," అత్యంత క్లుప్తమైన విధానములో ఇలా చెబుతుంది, త్రిత్వములోని రెండవ పురుషమూర్తి అధికారములోను, ఆరాధనలోను, లక్షణములలోను, త్రిత్వములోని మొదటి పురుషమూర్తికి సమానుడు, అయినప్పటికీ వారు ఒకరు కారు. యోహాను 1:1 క్రీస్తు దైవత్వమును బోధిస్తుందా? ఖచ్చితంగా బోధిస్తుంది. పత్రములు దీనిని గురించి భిన్నాభిప్రాయాలు కలిగియున్నాయా? పత్రములలో ఎలాంటి మార్పులు లేని వచనములలో ఇది ఒకటి. యోహాను 1:1 వచనమును మనం పూర్తిగా నమ్మవచ్చు. అది క్రీస్తు దైవత్వమును ఉద్ఘాటిస్తుంది.

**డా. జాస్ మెకిన్లే**

యోహాను సువార్తలో, ఒక పరిచయంతో — మొదటి పద్దెనిమిది వచనములు — అతడు పాఠకులకు యేసును పరిచయం చేస్తాడు అక్కడ అతడు ఇలా అంటాడు, "యేసు వాక్యము; వాక్యము దేవుని యొద్ద ఉండెను; వాక్యము దేవుడైయుండెను" ... కాబట్టి, యేసును దేవుని వాక్యమని పిలచుట పాత నిబంధన నేపథ్యములో చాలా త్వరగా, యేసును దైవికమైన వ్యక్తిత్వముగా గుర్తించుట, ఆయన దైవికమైనవాడని గుర్తించుట అయ్యున్నది. ఆయన స్వయంగా సంపూర్ణంగా దేవుడు అయ్యున్నాడు. యోహాను కూడా దానిలో ఇలా అంటున్నాడు, "ఆదియందు వాక్యముండెను," అలా చెబుతూ, యేసునందు నూతన సృష్టి కలుగుతుందని చెబుతున్నాడు. కాబట్టి, ఆదియందు సృష్టిని చేయుచున్న దేవుడు వాక్యము మరియు ఆత్మ ద్వారా సృష్టించినవాడు, దేవుడు ఇప్పుడు ఒక నూతన సృష్టిని తీసుకొనివస్తున్నాడు, ఇప్పుడు వాక్యము ఇక్కడ ఉన్నది, ఇప్పుడు ఆయన తన జీవితములో దానిని చూపుతున్నాడు. కాబట్టి, యేసును దేవుని వాక్యము అని పిలచుట ద్వారా, ఆయన దేవుని కుమారుడని, దైవిక ప్రతినిధని, ఆయన జీవము అనుగ్రహించువాడని యోహాను చెబుతున్నాడు.

**డా. జెఫ్ లోమాస్**

యోహాను తన సువార్తను ఆరంభించినప్పుడు — ఇతర సువార్త రచయితలకు భిన్నంగా — క్రీస్తు వ్యక్తిత్వముతో ఆరంభిస్తాడు. యోహాను 1:1 "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను," తరువాత ఎంతో ఉద్ఘాటనతో "వాక్యము దేవుడై యుండెను." అవును, తరువాత యోహాను 1:14లో మనం ఇలా

చదువుతాము, "ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; ... అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి." కాబట్టి యేసు దేవుడని చెబుతూ యోహాను తన సువార్తను ఆరంభిస్తాడు. యోహాను సువార్తలో క్రీస్తు పెదవుల మీద కూడా దీనిని మనం చూస్తాం. యోహాను 10లో క్రీస్తు ఇలా అనుచున్నాడు, "నేనును తండ్రియును ఏకమైయున్నాము." ఇక్కడ ఆసక్తికరంగా, క్రీస్తు తనను తాను తండ్రి ఎదుట ఉంచుకొని, తండ్రితో తన సమానత్వమును ఉద్ఘాటించుచున్నాడు. అంతేగాక "నేనే" వాక్యభాగములు, ఇగో ఎమి వాక్యభాగములు ఉన్నాయి, అక్కడ క్రీస్తు "నేను నిజమైన ద్రాక్షావల్లిని," "నేను లోకమునకు వెలుగును," లేక యోహాను 8లో మరింత నిర్ఘాంతపరచు వాక్యభాగములు, "అబ్రాహామునకు ముందే, నేను ఉన్నాను" వంటి వాక్యభాగములు ఉన్నాయి.

## ప్రశ్న 6:

### నరుడైన యేసు కూడా దేవునిగా ఉండవలసిన అవసరత ఏమిటి?

స్పష్టముగా, యేసు నిజమైన సజీవుడైన దేవుడు అని లేఖనము బోధిస్తుంది. పౌలు, యోహానులు ఇరువురూ దీనిని అర్థం చేసుకున్నారు. యేసు సంపూర్ణంగా దేవుడు మాత్రమే కాదుగాని సంపూర్ణంగా మనుష్యుడు కూడా అనునది త్రిత్వములోని గొప్ప మర్మములలో ఒకటైయున్నది. ఆయన మానవత్వము ద్వారా — ఆయన జీవితము, మరణము, పునరుత్థానముల ద్వారా — మనం రక్షింపబడియున్నాము. నరుడైన యేసు నిత్యుడైన దేవుడు కాబట్టి, శక్తి మరియు మహిమ విషయంలో తండ్రితో సమానుడు కాబట్టి, ఆయన యోగ్యుడని మన పాపముల నుండి మనలను విమోచించగలడని నమ్మవచ్చు. నరుడైన యేసు కూడా దేవునిగా ఉండవలసిన అవసరత ఏమిటి?

**డా. డెరెక్ థామస్**

మనం దేవునితో సమాధానపరచబడవలసియుంటే, కేవలం దేవుడు మాత్రమే పాపమును క్షమించగలడు. ఇందువలనే, క్రీస్తుశాస్త్రమును గురించిన గొప్ప సంభాషణలలో... విశేషముగా, పన్నెండు పదమూడు శతాబ్దములలో తాను వ్రాసిన ప్రఖ్యాతిగాంచిన పుస్తకమైన కుర్ డియస్ హోమో — ఎందుకు దైవ-మానవుడు — లో కేంటర్బెరి వాడైన అన్సెలం ఈ ప్రశ్న అడిగాడు: మధ్యవర్తి దేవునిగా నరునిగా ఎందుకు ఉండవలసివచ్చింది? — ఆయన నిజముగా దేవుడు, నిజముగా మనుష్యుడు, ఒకే వ్యక్తిత్వములో రెండు స్వభావములు. ఆయన నరుడై ఎందుకు ఉండాలంటే, ఆయన మనకు ప్రాతినిధ్యం వహించాలి. మన వలె ఆయన కూడా ప్రతి విషయములో శోధింపబడాలి. ఆయన రెండవ నరుడు, చివరి ఆదాము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అయ్యుండాలి, అయితే ఆయన దేవుడు కూడా అయ్యుండాలి, ఎందుకంటే దేవుడు మాత్రమే పాపమును క్షమించగలడు, ఎందుకంటే ఆదాము దేవునికి విరోధముగానే పాపము చేశాడు. అందువలనే యేసు యొక్క రెండు స్వభావముల యొక్క నిశ్చయ అవసరతను గురించి, ఆయన ఒకే సమయములో నరునిగా దేవునిగా ఉండాలని అన్సెలం మరియు ఇతరులు వాదించారు.

### డా. జె. స్కాట్ హోరెల్

దేవుడు క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొను విధానమును గురించి 2 కొరింథీ 5వ అధ్యాయం మాట్లాడుతుంది... క్రీస్తు మన కొరకు పరిపూర్ణ ప్రత్యామ్నాయమగుచుండగా దీనిని మనం స్పష్టంగా చూస్తాము. ఆయన సంపూర్ణంగా నరుడైయుండి పాపములేనివాడు కాబట్టి, ఆయన మన సంపూర్ణ ప్రత్యామ్నాయంగా ఉండగలడు. అయినప్పటికీ, ఆయన దేవుడు కాబట్టి, ఫ్రాన్సిస్ షాపర్ చెప్పినట్లు, సిలువ మీద ఆయన మరణమును నమ్ము వారందరి కొరకు "అపరిమితమైన విలువ" ఉంటుంది. కాబట్టి, తండ్రి మరియు కుమారుడు ఆ ప్రత్యామ్నాయమును అమలు చేయుట మనం చూస్తాము. అందువలనే ఆయన వధించబడిన గొర్రెపిల్లగా ఆరాధించబడుతున్నాడు, ఆయన ప్రతి గోత్రము, భాష, దేశము మరియు ప్రజల నుండి తన రక్తము ద్వారా కొనియున్నాడు.

యేసు దేవుడు మరియు మనుష్యుడు అని లేఖనములు స్పష్టంగా చెబుతున్నాయి. ఆయన త్రిత్వములోని రెండవ పురుషమూర్తి, అనగా కుమారుడైన దేవుడు. దేవుని నిత్య కుమారుడు నరుడై మన మధ్యన నివసించుట ఒక అద్భుతమైన సత్యం. మనం దేవుని పిల్లలముగా, యేసు సహోదరీ సహోదరులముగా ఉండుటకు ఆయన మరణించి తిరిగిలేచాడు. ఇది మన కొరకు దేవుని గొప్ప ప్రేమ. యేసు దేవుడు కాబట్టి, ఆయనను మనం స్వేచ్ఛగా ఆరాధించవచ్చు, ఆయన మహిమ, శక్తి మరియు అనుదినము మన మీద కుమ్మరించు మంచితనమును బట్టి ఆయనను కొనియాడవచ్చు.

లేఖనము నుండి తండ్రి మరియు కుమారుని యొక్క దైవత్వమును వెలికితీయుట ద్వారా త్రిత్వములోని ఐక్యతను మనం పరిగణించాము కాబట్టి, ఇప్పుడు పరిశుద్ధాత్మ వైపుకు మన దృష్టిని మళ్లించుదాము. త్రిత్వములోని మూడవ పురుషమూర్తి కూడా సంపూర్ణంగా దేవుడని లేఖనము బోధిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఆత్మ

## ప్రశ్న 7:

## పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును లేఖనము నుండి మనం ఎలా కనుపరచగలము?

లేఖనములు కుమారుని యొక్క దైవత్వమును గురించి మాట్లాడునంత తరచుగా పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును గురించి మాట్లాడవు. అయితే, సృష్టింపబడని దైవత్వమైన పరిశుద్ధాత్మను గురించి లేఖనములో కొన్ని చోట్ల మనం స్పష్టంగా చూడవచ్చు. పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును లేఖనము నుండి మనం ఎలా కనుపరచగలము?

**డా. గ్లెన్ ఆర్. క్రెయ్డర్**

**కుమారుని దైవత్వము వలె, ఆయన సృష్టికర్త, ఆయన తండ్రి నుండి పంపబడినవాడు మొదలగు విషయములను చెప్పుటకు భిన్నముగా, క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ దైవత్వమును గురించిన ప్రశ్నను గురించి స్పష్టముగా వర్ణించబడలేదు. పరిశుద్ధాత్మకు అదే విధమైన ఆసక్తి చూపబడలేదు. దైవత్వములోని ముగ్గురు పురుషమూర్తులు ప్రస్తావించబడిన విధానములో నుండి, యేసు బాప్తిస్మమందు, దేవాలయములో ఆయనను తీసుకొనివెళ్లినప్పుడు, అలాంటి సందర్భాలలో వారు కలిసి కనిపించు విధానములో నుండి ఒక విషయమును బలముగా తెలుపవచ్చు. అయితే ప్రధానముగా, యేసు ఆత్మను గురించి మాట్లాడు విధానములో ఇది కనపడుతుంది, మేడగది కథనములో ఆయన ఇలా అన్నాడు, "నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను మీకనుగ్రహించును — ఆయన నావంటివాడు గనుక మీరు ఆయనను యెరిగియున్నారు — ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును." అయితే కీలకమైన, ముఖ్యమైన వాక్యభాగము అపొస్తలుల కార్యములు 5వ అధ్యాయం, అక్కడ అననీయ సప్పీరాల కథనములో, వారు అపొస్తలులకు అబద్ధం చెప్పారు, వారు అమ్మిన ఇంటికి, ఆస్తికి కొంత సొమ్మును పొందామని చెప్పారు, కానీ దాని కంటే ఎక్కువే పొందారు. పేతురు వారిని గద్దించినప్పుడు, అతడు ఇలా అన్నాడు, "మీరు పరిశుద్ధాత్మతో అబద్ధమాడిరి." అదే కథనములో కొంత సమయం తరువాత "మీరు మనుష్యునితో అబద్ధమాడలేదనుగాని, దేవునితోనే అబద్ధమాడితిరి." కాబట్టి, పరిశుద్ధాత్మతో అబద్ధమాడుట అంటే దేవునితో అబద్ధమాడుటయే.**

**రెవ. డా. ఇమాద్ ఎ. మిఖైల్, అనువాదము**

వాస్తవానికి, పరిశుద్ధాత్మ దేవుడని కనుపరచుటకు లేక వేదాంతవేత్తలు చెబుతున్నట్లు, పరిశుద్ధాత్మ దైవత్వమును కనుపరచుటకు ఒకటి కంటే ఎక్కువ విధానములు ఉన్నాయి. మొట్టమొదటిగా, సృష్టిలో పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును, సృష్టిలో ఆయన భూమికను మనం చూస్తాము. ఆదికాండము 1:1-2లో:

ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను; దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను (ఆది. 1:1-2)

ఇక్కడ రెండు విషయములు ఉన్నాయి. మొదటిగా, దేవుడు పరిశుద్ధాత్మను చేసియున్నాడని లేఖనములు చెప్పవు. ఆయన సృజింపబడలేదు. ఆయన సృష్టికర్తైయున్నాడు. ఆయన దేవుడైయున్నాడు. ఇది మొదటి విషయం. రెండవదిగా దేవుని ఆత్మ సృష్టి ప్రక్రియలో పాలుపంచుకున్నాడు, ఆయన సృజింపబడినవాడు కాకపోవుట మాత్రమేకాదుగాని, ఆయన దేవుడు కాబట్టి, ఆయన సృష్టికర్త కాబట్టి ఆయన సృష్టి ప్రక్రియలో పాలుపంచుకున్నాడు. "దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను" అను వ్యక్తీకరణలో, తన పిల్లల గూడు మీద అల్లాడు పక్షి రూపకమును మనం చూస్తాము. అనగా ఆయన తన గూడును హత్తుకొని జీవమునిస్తున్నట్లు ఉంది. కాబట్టి, దేవుని ఆత్మ లోకమునకు జీవమునిచ్చునను రుపాము ఇక్కడ ఉంది. ఆయన సృష్టికర్త, కాబట్టి, ఇక్కడ పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును మనం చూస్తాము.

ఆయన దైవత్వమును — ప్రత్యక్షతలో ఆయన భూమికను—చూపు రెండవ విధానము కూడా ఉంది. కుమారుని ద్వారా మరియు పరిశుద్ధాత్మ ద్వారా ఆయన తనను తాను బయలుపరచుకుంటాడు. 1 కొరింథీ. 2:9-11ను నేను చదువగోరుచున్నాను.

ఇందునుగూర్చి దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు,
మనుష్య హృదయమునకు గోచరముకాలేదు
అని వ్రాయబడియున్నది — మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచియున్నాడు. ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు. ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే

గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు (1 కొరింథీ. 2:9-11).

ఇక్కడ మాటలు స్పష్టంగా ఉన్నాయి. పరిశుద్ధాత్మ దేవుని బయలుపరచుటకుగాను, ఆయన దేవునితో సమానంగా ఉండాలి; ఆయన దేవుని ఆలోచనలను ఎరిగియుండాలి. ఒక దేవదూత లేక సృష్టము సృష్టికర్తను బయలుపరచుట అసాధ్యము, ఎందుకంటే అతడు దేవుని లోతులను వెదకలేడు. అయితే నరుని ఆత్మ నరుని విషయములు తెలుసుకొను విధంగానే, దేవుని ఆత్మ దేవుని విషయములను ఎరిగియున్నాడు, ఇది పరిశుద్ధాత్మ దైవత్వమును మనకు కనుపరుస్తుంది.

మనకు పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును చూపు మూడవ విధానం ఉంది — విశ్వాసుల జీవితాలలో ఆయన భూమిక, సంఘ జీవితములో ఆయన భూమిక. ఈ సమయంలో చెప్పుటకు చాలా విషయాలు ఉన్నాయి, కానీ 1 కొరింథీ పత్రికలోని మూడవ అధ్యాయం చూద్దాము. 1 కొరింథీ. 3:16లో పౌలు పరిశుద్ధాత్మను గురించి మాట్లాడుతున్నాడు.

మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? (1 కొరింథీయులకు 3:16)

ఈ పదములను జాగ్రత్తగా పరిశీలించండి. "...మీరు దేవుని ఆలయమైయున్నారు" అని అతడంటున్నాడు. ఎందుకని? ఎందుకంటే "దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడు." ఒకవేళ దేవుని ఆత్మ దేవుడు కాని యెడల, ఆయన మనలో నివసించుట మనలను దేవుని మందిరముగా ఎలా చేయగలదు? మందిరము యొక్క ఆలోచన ఏమిటంటే, దేవుడు తన సొంత మందిరములో నివాసముంటాడు. కాబట్టి, దేవుని ఆత్మ దేవుడు కాని యెడల, అతడు ఎన్నడును 16వ వచనములోని మాటలను చెప్పియుండడు, "మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడు." కాబట్టి, అతడు దేవుని ఆత్మను దేవునితో పోల్చుతాడు. మనలో పరిశుద్ధాత్మ నివసించుట మనలను దేవాలయముగా చేస్తుంది, ఎందుకంటే ఆత్మ దేవుడైయున్నాడు. ఇక్కడ విషయం చాలా స్పష్టంగా ఉంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రశ్న 8:

## పరిశుద్ధాత్మ కార్యములు ఆయన దైవత్వమును ఎలా కనుపరచగలవు?

తండ్రి కుమారులు దైవికమైనవారిగా ఉన్న విధంగానే పరిశుద్ధాత్మ కూడా దేవుడైయున్నాడు. ముగ్గురూ సృష్టింపబడనివారు, ముగ్గురూ శక్తిలోను, మహిమలోను, వ్యక్తిత్వములోను, ప్రతి దైవిక లక్షణములోను సమానులైయున్నారు. ఆయన లేఖనములో చేయుచున్న విషయములలో ఈ సత్యము మరింత స్పష్టముగా కనిపిస్తుంది. పరిశుద్ధాత్మ కార్యములు ఆయన దైవత్వమును ఎలా కనుపరచగలవు?

### డా. మైక్ ఫబరెజ్

**బైబిలులో ఆరంభము నుండి ముగింపు వరకు ఆత్మ కార్యములు ఆయన దైవత్వమును ప్రతిబింబిస్తాయి, ఆయన నిజముగా దేవుడని దేవునితో సమానుడని, దేవునితో సహ సమానుడని తెలియజేస్తాయి. ఆది నుండే ఆయన సృష్టికి ప్రతినిధి అని మనం చూస్తాము. క్రీస్తు సృష్టికి ప్రతినిధిగా వర్ణించబడిన విధంగానే, బైబిలులోని రెండవ వచనములో ఆత్మ ఆ విధంగా వర్ణించబడ్డాడు, ఆయనే నరులకు జీవము అనుగ్రహించువాడని యోబు గ్రంథము స్పష్టము చేస్తుంది. అవును, ఒకే సృష్టికర్త ఉన్నాడు. సృష్టికర్త ముగ్గురు పురుషమూర్తులుగా ఉన్నాడు, దైవత్వములోని ముగ్గురు పురుషమూర్తులు సృష్టిలో పాలుపంచుకున్నారని వర్ణించబడింది. దీనిలో మర్మముంది, కానీ స్పష్టముగా దైవత్వము కూడా ఉంది. లేఖనము యొక్క రచనను పర్యవేక్షించినవానిగా ఆయన వర్ణించబడినాడు. 2 పేతురు 1:21 చెబుతున్నట్లు, పరిపూర్ణమైనదిగా, అది నెరవేర్చబడు వరకు దానిలో నుండి ఒత్తుగాని పొల్లు గాని తొలగించబడదు అని వర్ణించబడిన ఈ గ్రంథమును వ్రాయుటకు ఆయనే రచయితలను నడిపించాడు. దేవుడు మాత్రమే అలా చేయగలడు. యెషయా గ్రంథములో, అంతము నుండి ఆదిని చూడగల దేవుని గురించి మాట్లాడబడింది, అది నమోదు చేయబడి ఆయన ప్రవక్తలకు బయలుపరచబడింది. చూడండి, దేవుని ఆత్మ దానికి ప్రతినిధి, మరియు ఇది నిజముగా దేవుని కార్యమైయున్నది. లేఖనములో అనేక విషయాలు దానిని వర్ణిస్తాయి, అయితే సృష్టి, పర్యవేక్షణ, లేఖనముల ఉత్పత్తి ఆత్మ దైవత్వమును చూచుటకు రెండు చాలా స్పష్టమైన మార్గములైయున్నవి.**

### డా. కీత్ జాన్సన్

**పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును కనుపరచు కొన్ని క్రియలు ఉన్నాయి, వాటిలో నాలుగింటిని నేను క్లుప్తంగా ప్రస్తావిస్తాను. మొదటిగా, యోహాను 16లో, ఆత్మ తీర్పు తీర్చుతాడని వ్రాయబడియుంది. అయినప్పటికీ, తీర్పు తీర్చుట కేవలం దేవునికి**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మాత్రమే చెందినదని మనకు తెలుసు. రెండవదిగా, ఆత్మ సృష్టిలో పాలుపంచుకొనుచున్నాడని కీర్తనలు 33:6లో మనం చూస్తాము. అయినప్పటికీ సృష్టించుట దేవుడు మాత్రమే చేయగలడు. యోహాను 3వ అధ్యాయములో, ఆత్మ పునరుత్పత్తి కలిగిస్తాడని, ఆయన క్రొత్త జీవితాన్ని కలిగిస్తాడని మనం చూస్తాము, అయితే దీనిని దేవుడు మాత్రమే చేయగలడు. చివరిగా, ఆత్మ లేఖనములను ప్రేరేపించుచున్నాడని 2 తిమోతి 3:16లో మనం చూస్తాము. అయినప్పటికీ, దేవుడు మాత్రమే తనను తాను మనకు బయలుపరచగలడు. ఈ విషయములన్నీ కలిసి పరిశుద్ధాత్మ దైవత్వమును చూపుతాయి.

**డా. ఉచె అనిజర్**

పరిశుద్ధాత్మ కార్యముల ద్వారా ప్రధానంగా మనం పరిశుద్ధాత్మను అర్థం చేసుకోగలము. కాబట్టి, ఆత్మ దైవత్వమును గురించి ఆదిమ సంఘములో ప్రధానమైన వాదనలలో ఒకటి ఏమిటంటే, ఆత్మ దేవుడు మాత్రమే చేయగల కార్యములను చేస్తాడు, ఒకవేళ అదే నిజమైతే అయితే — ఆత్మ దేవుడు మాత్రమే చేయగల పనులు చేస్తే — ఆత్మే దేవుడైయున్నాడని మనం తెలుసుకోవాలి. కాబట్టి, ఉదాహరణకు, మనం క్రొత్త నిబంధనను చదివినప్పుడు, రోమా 8వ అధ్యాయము ఇలా మాట్లాడుతుంది, "క్రీస్తును మృతులలో నుండి లేపిన ఆత్మ" మనలో నివసించుచున్నాడు, అదే ఆత్మ "[మన] మర్త్యమైన శరీరములకు జీవమునిస్తాడు." కాబట్టి, ఆత్మ పునరుత్థాన జీవితమునకు, నూతన జీవమునకు ప్రతినిధిగా ఉన్నాడు. నూతన జీవమును ఎవరు అనుగ్రహిస్తారు? అసలు జీవమును కలిగించువారు ఎవరు? స్వయంగా దేవుడే. కాబట్టి, ఆత్మ జీవమునిచ్చు సర్వశక్తిగల దేవుడు అయ్యున్నాడని పౌలు స్పష్టంగా చెబుతున్నాడు. మరియు క్రొత్త నిబంధన అంతటిలో మనం ఇలా చదువుతాము ... ఆత్మ పరిశుద్ధపరుస్తాడు. మీరు పాత నిబంధనను చదివి ఈ ప్రశ్నను అడిగినప్పుడు, "దేవుని ప్రజలను పరిశుద్ధులుగా చేయునది ఎవరు?" దీనికి జవాబు సూటిగా ఉంది; స్వయంగా దేవుడే తన ప్రజలను పరిశుద్ధులు చేస్తాడు. కాబట్టి, క్రొత్త నిబంధనలో పరిశుద్ధపరచుట సూటిగా ఆత్మతో ముడిపడియున్నప్పుడు, క్రొత్త నిబంధన ఏమి చెబుతుందంటే, ఆత్మ స్వయంగా యెహోవా, ఆయన దేవుడు, పాత నిబంధనలో మీరు చూచు దేవుడు అని చెబుతుంది.

పరిశుద్ధాత్మ త్రిత్వములోని దైవికమైన పురుషమూర్తి అని లేఖనము స్పష్టముగా బోధించుచుండగా, క్రైస్తవుల మధ్య కూడా ఆత్మను గురించి వ్యక్తిత్వము లేని విధంగా సంబోధించుట చాలా సహజం. నేడు చాలామంది క్రైస్తవులు ఆయనను, దైవికమైన పురుషమూర్తి, "ఆయన" అని పిలువక "అది"

— వ్యక్తిగతముకాని శక్తి — అని సంబోధిస్తారు. అయితే మనం లేఖనములను జాగ్రత్తగా పరిశీలించినప్పుడు, ఆత్మ నిజంగా దైవికమైన పురుషమూర్తియేగాని, కేవలం వ్యక్తిత్వంలేని శక్తి మాత్రమే కాదని మనం చూస్తాము. 1 కొరింథీ. 2:10-11లో పౌలు మాటలను దగ్గరగా చూద్దాము:

> **ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు. ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు (1 కొరింథీ. 2:10-11)**

దేవుని ఆత్మ దేవుని సంగతులను వెదకుతాడని, ఆయన ఆలోచనలను తెలుసుకుంటాడు అను విషయమును గమనించండి. ఇవి ఒక వ్యక్తిత్వములేని శక్తి యొక్క కార్యము కాదుగాని, ఒక వ్యక్తిత్వము యొక్క కార్యములైయున్నవి. కీర్తనలు 139:1లో కూడా మనం దీనిని చూస్తాము.

## ప్రశ్న 9:

## పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును లేఖనము నుండి మనం ఎలా కనుపరచగలము?

వెదకుట మరియు తెలుసుకొనుట ఇతర స్వయం-అవగాహనగల వ్యక్తిత్వములతో ప్రేమగల సంబంధం కలిగియున్న స్వయం-అవగాహనగల వ్యక్తిత్వము యొక్క విశేషమైన లక్షణమైయున్నది. దేవుని ఆత్మ ఒక వ్యక్తిత్వమని, దేవుని వ్యక్తిత్వము కంటే భిన్నమైనవాడని ఇది తెలియపరుస్తుంది. దేవుని ఆత్మ దేవుని యొక్క అవ్యక్తిగతమైన శక్తి లక్షణము లేక క్రియారూపములో ఉన్న వ్యక్తిగతముకాని శక్తి అయితే, ఆయన "వెదకలేడు" "తెలుసుకోలేడు." పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును లేఖనము నుండి మనం ఎలా కనుపరచగలము?

**డా. క్రెగ్ ఎస్. కీనర్**

**దేవుని ఆత్మను గురించి మాట్లాడు ప్రతి వాక్యభాగం ఆత్మను భిన్నమైన పురుషమూర్తిగా గుర్తించదు. అయితే ప్రత్యేకముగా త్రిత్వ వాక్యభాగములు ఉన్నాయి, ఉదాహరణకు, మత్తయి 28, "తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామమున బాప్తిస్మమిచ్చుచు..." 2 కొరింథీ. 13 వంటి ఇతర వాక్యభాగములు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మను గురించి ప్రస్తావించు వాక్యభాగములైయున్నవి. అంతేగాక, యోహాను 14-16లో, ఒక వ్యక్తి మాత్రమే చేయగల పనులను ఆత్మ చేయుటను గురించి మనం చదువుతాము. ఉదాహరణకు, యేసు తన వంటి మరొక మధ్యవర్తిని, అనగా పరిశుద్ధాత్మను పంపుతానని చెప్పాడు, ఆ ఆత్మ యేసు వలెనె లోకమును పాపము, నీతి మరియు**

తీర్పును గురించి ఒప్పింపజేస్తాడు. మనం సాక్షులుగా ఉన్న విధంగానే, ఆత్మ సాక్షి అయ్యున్నాడు. కాబట్టి, ఆత్మ అనేక వాక్యభాగములలో ప్రత్యేకమైన పురుషమూర్తిగా గుర్తించబడినాడు.

## రెవ. మైక్ ఒస్బోర్న్

లేఖనములో నుండి పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిత్వమును కనుపరచు అనేక విధానములను గురించి మనం ఆలోచించవచ్చు. బైబిల్ మరలా మరలా పరిశుద్ధాత్మను గురించి వ్యక్తిగత పదములలో మాట్లాడుతుంది. అనగా, ఒక వ్యక్తిగా ఉండుట అంటే శరీరముండాలని కాదు. అనగా మీకు వ్యక్తిగత లక్షణములు, గుణములు మొదలగునవి ఉన్నాయని అర్థం. ఉదాహరణకు, పరిశుద్ధాత్మ హృదయములను పరిశోధిస్తాడని బైబిల్ స్పష్టంగా మాట్లాడుతుంది. పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహిస్తాడు. పరిశుద్ధాత్మ బోధిస్తాడు. అనగా, యోహాను సువార్తను చదవండి, మరలా మరలా చదవండి, పరిశుద్ధాత్మ అంటే ఏమిటో యేసు చెబుతున్నాడు... ఆయన బోధించుచున్నాడు. ఆయన సర్వసత్యమును బయలుపరుస్తున్నాడు. ఆయన మార్గము చూపుచున్నాడు. ఆయన ఆదరణ కలిగించుచున్నాడు. ఆయన నడిపించుచున్నాడు. చూడండి, ఇవన్నీ ఒక వ్యక్తి చేయు పనులు. అంతేగాక, పరిశుద్ధాత్మ భావనలు కలిగియున్నాడని క్రొత్త నిబంధనలో తరువాత అపొస్తలులు చెబుతున్నారు. ఆయన దుఖపడతాడని ఎఫెసీ పత్రికలో పౌలు చెప్పాడు. 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికలో పరిశుద్ధాత్మను ఆర్పవద్దని, లేక అగ్నిని చల్లార్చవద్దని అతడు చెబుతున్నాడు. కాబట్టి, ఇవన్నీ వ్యక్తులు మాత్రమే చేయగలరు. పరిశుద్ధాత్మ ఒక శక్తి కాదు. ఆయన "అది" కాడు. ఆయన "ఆయనే."

## డా. పీటర్ వాల్కర్

పరిశుద్ధాత్మ శక్తి — అపొ. 2, "వీయుచున్న గాలి" — అని క్రొత్త నిబంధన అనేక సందర్భాలలో చెబుతుంది, అయితే పరిశుద్ధాత్మ కేవలం శక్తి మాత్రమే కాడు. మనం పరిశుద్ధాత్మను దుఖపరచవచ్చని ఒక సందర్భములో పౌలు వర్ణిస్తున్నాడు. మీరు ఒక వ్యక్తిని మాత్రమే దుఖపరచగలరు. యోహాను 14లో యేసు మాట్లాడుతూ, యేసు వంటి మరొకరిని, మరొక సహాయకుని పంపుతానని చెబుతున్నాడు, ఆయన యేసును గురించి సాక్ష్యమిస్తాడు. అక్కడ యేసు భాష స్పష్టముగా ఒక వ్యక్తిని, యేసు వంటి వ్యక్తిని వర్ణిస్తుంది. క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ వ్యక్తిగత పదజాలములతో వర్ణింపబడియున్నాడు, కేవలము వ్యక్తిగతము కాని ఒక శక్తిగా కాదు. గనుక మిగిలిన సంఘ సభ్యులంతా ఇట్టి సాక్ష్యమును అంగీకరించారు

మరియు "మేము కూడా దీనినే నమ్ముతున్నాము" అన్నారు. దీనిని తరువాత విశ్వాస ప్రమాణముగా వ్రాయుటకు, దానిని గురించిన నిజమైన చర్చ జరుగుటకు మూడు నాలుగు వందల సంవత్సరాలు పట్టింది, అయితే నాల్గవ శతాబ్దములో కైసరియా వాడైన బేసిల్ దీనిని చర్చించినప్పుడు, అతడు ఒక క్రొత్త సిద్ధాంతమును తెలుపుట లేదుగాని, మూడు వందల సంవత్సరాల పాటు ప్రజలు నమ్మినదానిని అతడు ప్రజల ఎదుటకు తెచ్చాడు.

## ముగింపు

త్రిత్వములో ఐక్యతను గురించిన ఈ పాఠములో, లేఖనములోని ఒకే దేవుడు తనను తాను ముగ్గురు సృష్టింపబడని వ్యక్తిత్వములుగా బయలుపరచుకుంటాడని మనం చూశాము. లేఖనమంతా తండ్రి సంపూర్ణంగా దేవుడు, క్రొత్త నిబంధనలో కుమారుడు స్పష్టముగా దేవునిగా కనుపరచబడ్డాడు, ఆత్మ తండ్రి కుమారులతో సంపూర్ణ దైవత్వమును పంచుకొనుచున్నాడు.

దేవుని త్రిత్వ స్వభావమును గురించిన విశేషమైన వర్ణనతో బైబిలు ఆరంభించబడకపోయినప్పటికీ, లేఖనము దేవుని ముగ్గురు దైవిక పురుషమూర్తులలో ఒకే సారముగా బయలుపరుస్తుంది. ఈ ముగ్గురు దైవిక పురుషమూర్తులు సంపూర్ణముగా దేవుడే. దీని అర్థమును మనం పూర్తిగా గ్రహించుట కష్టమే. వాస్తవానికి, త్రిత్వము యొక్క స్వభావమును మనం ఎన్నడూ పూర్తిగా అర్థం చేసుకొనకపోవచ్చు. సాధారణ తర్కము ద్వారా త్రిత్వమును కొంత వరకు మాత్రమే అర్థం చేసుకోగలము, అది కొంత వరకు మర్మాత్మకమైనది అని లేఖనము తెలియపరుస్తుంది. అయితే లేఖనమును చదువుట ద్వారా, మన త్రియేక దేవుని మనం మరి ఉత్తమమైన రీతిలో అర్థం చేసుకొనుట ఆరంభించగలము. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ యొక్క ఐక్యతలో మనం ఆనందించవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.